శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త





## ఇరిగేషన్ అధికారులతో సోమిరెడ్డి చర్చ



**నెల్లూరు జులై 13, ప్రభాతవార్త – వైద్యం** జిల్లాలో ఇరిగేషన్ పనులపై నెల్లూరులోని వేదాయపాలెంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కార్యాలయంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమింరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. ఆదివారం జిల్లాలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటన ఉన్న నేపథ్యంలో పెండింగ్ పనులతో పాటు కొత్తగా చేపట్టాల్సిన పనులపై చర్చ జరిగింది. సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని పెండింగ్ పనులతో పాటు వాటి విషయంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు అవసరాల నేపథ్యంలో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులపై అధికారులతో పాటు ఐదు మండలాల నాయకులతో చర్చించిన సోమిరెడ్డి సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఎమ్మెల్యేగారు చెల్లాయపాళెం డ్రైన్ పూడిక తీయించండి



**బుచ్చి జులై 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలో వందల ఎకరాలకు డ్రైన్‌గా ఉపయోగపడే చెల్లాయపాళెం డ్రైన్ పూర్తి స్ధాయిలో పూడిపోయింది. గుర్రపుడెక్క, తుంగతో పూడిపోవడంతో నీళ్ళు వెళ్లేందుకు వీలు లేని విధంగా తయారు అయింది. ఈడ్రైన్ రెండు మండలాలలో ప్రవహించి బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కోవూరు కాలువ లోకలుస్తుంది. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పందించి చెల్లాయపాళెం డ్రైన్ పూడిక తీయించాలని రైతులు కోరుతున్నారు.

## లేబాకుల కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, జులై 13 ప్రభాతవార్త** కావలిలో ఇటీవల మరణించిన లేబాకుల సుధాకర్‌రెడ్డి, శేషారెడ్డిల కుటుంబ సభ్యుల్ని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. లేబాకుల సోదరుడు విజయ్‌కుమార్‌రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి వెంట వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నేత చెన్ను ప్రసాద్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా ముఠా అరెస్టు



**నెల్లూరు క్రైం, జులై 13, ప్రభాతవార్త** నెల్లూరును గంజాయి రహిత జిల్లాగా తీసుకురావడంలో భాగంగా జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు జిల్లాల పోలీసులు గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలోనే నవాబుపేట సిఐ బాబి ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది ఇద్దరు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 3.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సంఘటన సంబంధించిన వివరాలను శనివారం ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి సిహెచ్ సౌజన్య వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు నగరంలోని కోటమిట్టకు చెందిన షేక్ షాహుల్ హమీద్, షేక్ అల్లాబక్షులు ఏజెన్సీ ప్రాంతంలో గంజయిని కొనుగోలు చేసి తీసుకొచ్చి నగరంలో విక్రయాలు జరుపుతుంటారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిరోధక చర్యలపై దృష్టి పెట్టడంతో జిల్లా పోలీస్ శాఖ ఆ దిశగా చర్యలకు ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ గంజాయి అక్రమ రవాణా ముఠాను పోలీసులు స్థానిక భగత్ సింగ్ కాలనీ సమీపంలో పట్టుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన నవాబుపేట సిఐ బాబీతో పాటు ఎస్ఐలు చంద్రావతి, రెహమాన్ ఇతర సిబ్బందిని ఎస్పి అభినందించారు.

## నత్తనడకన మాలకొండ అభివృద్ధి పనులు



**వలేటివారిపాలెం జూలై 13, ప్రభాతవార్త** మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో భక్తుల సౌకర్యార్ధం సుమారు రూ.9కోట్లుతో చేపట్టిన అభివృద్ధిపనులు నత్తనడకన సాగుతుండడంపై కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అసహనం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాలకొండ వచ్చారు. ఎమ్మెల్యేచే ఆలయ పూజారులు గౌరీ, నరసింహాచారులు ప్రత్యేక పూజలు చేయించారు. తదుపరి ఆయన ఆలయ పరిసరప్రాంతాలనుపరిశీలించారు. భక్తులకు ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. అభివృద్ధిపనుల నిర్వహణలో జాప్యానికి కారణమేమిటని అధికారులను ప్రశ్నించారు. కాంట్రాక్టర్ వివరాలను సేకరించారు. అన్నదాన సత్రం పక్కన రిటైనింగ్ వాల్, కొండపైకి మెట్లదారి ఆధునీకరణ, కళ్యాణ మండపంపై గదులు నిర్మాణం, క్యూలైన్ ఆధునీకరణ తదితర పనులను మంజూరుచేశారు. ఇవి నత్తనడకన సాగుతున్నాయి. పైగా నాసిరకంగా పనులు జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపద్యంలో ఆయన అభివృద్ధి పనులును పరశీలించారు. త్వరితగతిన పనుల పూర్తిచేయాల్సిందిగా కమీషనర్ కె.బి శ్రీనివాసరావుకు సూచించారు. తదుపరిఅన్నదానకార్యక్రమంలో ఎదురవుతున్న సమస్యలు పలువురు ఆయన దృష్టికి తెచ్చారు. ఉచిత అన్నదాన కార్యక్రమ క్యూలో పిల్లలువృద్ధులకు ప్రత్యేకఏర్పాట్లుచేయాల్సిందిగా సూచించారు.

**ఎమ్మెల్యేకోసం భక్తులు:** ఎమె మ్మెల్యే నాగేశ్వరరావుని చూడడానికి మాట్లాడడానికి, కరచలనానికి, పోటోలకు సెల్ఫీలకు మాలకొండలో పలువురు ఎగబడ్డారు. అన్నదాన క్యూలో తొక్కిసలాడుతూ ఆయనతో కరచాలనం చేశారు. అనేక మంది భక్తులు ఆయనను భక్తులకు అసౌకర్యం కల్గిస్తే తీవ్ర పరిణామాలు:భక్తులకు త్వరితగతిన దర్శనం అందించాల్సిందిగా అదికారులకు సూచించారు. ఇందులో ఎటువంటి ఆటంకాలు కల్గించిన ఉపేక్షించేదిలేదని ఆయన అన్నారు. షాపుల నిర్వహకులు అంగళ్లఎదుట గల స్దలాన్ని ఆక్రమించి షాపులు నిర్వహిస్తున్నారు. దీంతో దర్శనానికి వెళ్లే భక్తులకు ఆటంకం కలుగుతుంది. ఈ విషయమై ఆక్రమణలు తొలగించడంలో ఇబ్బందులు ఏంటని కమీషనర్ శ్రీనివాసరావును ప్రశ్నించారు. నిర్వహకుల్లో ఒకరైన శివయ్యను పిలిపించి ఆక్రమణలు తొలగించాల్సిందిగా సూచించారు. షాపింగ్ కాంప్లెక్స్‌లో ఖాళీగా ఉన్న గదులను సైతంకు వినియోగించుకోవాల న్నారు. స్వామి వారి దర్శ నానంతరం తిరుగు ప్రయాణంలో గల మెట్లదారిన నడవడానికి భక్తులు పడుతున్న ఇబ్బం దులును ఎమ్మెల్యే ప్రత్యక్షంగా గమనించారు. దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాటుచేయాల్సిందిగా కమీషనర్‌కు సూచిం చారు. తెదేపా మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, తెదేపా సీనియర్ నేతలు వడ్లమూడి సురేష్, కాకుమాని హర్ష, వలేటి నరసింహం, గట్టమనేని లక్ష్మీనరసింహం, గుర్రం మాల్యాద్రి కామినేని అశోక్, వీరయ్య, పెగడ మోహనరావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఈ మాచిరాజు మురళి, మాజీ ఎంపీటీసీ పొడపాటి

## నెల్లూరు ఎస్పీగా జి. కృష్ణకాంత్



**నెల్లూరు క్రైం, జులై 13, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ఎస్పిగా జి. కృష్ణకాంత్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రధాన కార్య దర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ శనివారం ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర వ్యాప్త బదిలీల్లో భాగంగా ప్రస్తుతం నెల్లూరు జిల్లా ఎస్పిగా పని చేస్తున్న ఆరిఫ్ హాఫీజ్‌ను బదిలీ చేశారు. ఆయన స్థానంలో కర్నూలు ఎస్పీగా పనిచేస్తు న్న కృష్ణకాంత్‌ను నియమించారు. 2017బ్యాచ్‌కు చెందిన కృష్ణకాంత్ స్వస్థలం అనం తపురం జిల్లా, గుత్తి మండలం, ఎస్ఎస్ పల్లె గ్రామం త్వరలో ఆయన జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత ఎస్పి ఆరిఫ్ హాఫీజ్‌ను బిజేపి కార్యాలయంలో రిపోర్ట్ చేసుకోవాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## కోనలో వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



**పెంచలకోన(రాపూరు), జూలై13ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి కళ్యాణోత్సవం శనివారం పెంచలకోనలోని స్వామి వారి ఆస్థాన మండపంలో వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామున స్వామి వారి మూల మూర్తికి అభిషే కం, పూలాంగి సేవ, గోపూజ నిర్వహించారు. ఉద యం 10 గంటలకు స్వామి వారి ఆస్థాన మం డపంలో స్వామి వారిని ఉభయదేవేరులతో కలసి శోబాయమానంగా ఆలంకరింప చేసిన తదుపరివేద పండితులు వేదమంత్రోచ్ఛరణల మద్య స్వామి అమ్మవార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రంస్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మ వార్లకు సహస్ర దీపాలంకరణమండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ,స్వామి, అమ్మువార కళ్యాణోత్సవాన్ని తిలకించారు. పెద్ద ఎత్తున వచ్చిన భ క్తులకు కావలసిన భోజన వసతి ఏర్పాట్లను ఆలయ డిప్యూటీకమీషనర్ విజయ సాగర్ బాబు,, ఇతర సిబ్బంది పర్యవేక్షించగా, స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులురామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.



## భారీ చోరీ కేసులో నిందితుల అరెస్టు

### 45 సవర్ల బంగారు నగలు, ఒక టీవీ స్వాధీనం



**నెల్లూరు క్రైం, జులై 13, ప్రభాతవార్త** ఇటీవల బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో జరిగిన ఒక భారీ దొంగతనానికి సంబంధించి ముగ్గురు సభ్యుల ముఠాను నెల్లూరు సిసిఎస్, బుచ్చిరెడ్డిపాలెం పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. తీగ లాగితే డొంక కదిలినట్టు మరో రెండు దొంగతనాలకు సంబంధించిన చిక్కు ముడి కూడా వీడింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి సిహెచ్ సౌజన్య వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు ముత్తుకూరు మండలం బ్రహ్మదేవి గ్రామానికి చెందిన షేక్ గౌస్ బాషాకు అదే గ్రామానికి చెందిన షేక్ అబిద్, బుచ్చిరెడ్డిపాలెం ఖాజా నగర్‌కు చెందిన షేక్ అల్తాఫ్‌లు సమీప బంధువులు, చెడు వ్యసనాలకు జల్సాలకు అలవాటుపడిన గౌస్ భాష తనతో పాటు తనకు కుమారుల వరుసైన మిగతా ఇద్దరు నిందితులతో కలిసి చిన్న చిన్న దొంగతనాలు చేస్తు క్రమేణా భారీ చోరీలకు పాల్పడుతుంటారు. ఈ క్రమంలోనే గత నెల 26వ తేది బుచ్చిరెడ్డి పాలెం బ్రాహ్మణ వీధిలో ఒక కుటుంబం ఇంట్లో లేని సమయంలో భారీ దొంగతనం జరిగింది. ఈ దొంగతనం కేసును ఛేధించే క్రమంలో నెల్లూరు సిసిఎస్ డిఎస్‌పి రామకృష్ణచారి సూచనల మేరకు సిఐ కోటేశ్వరరావు, బుచ్చిరెడ్డిపాలెం సిఐ హైమారావుల ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రత్యేక బృందం నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో నిందితుల ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు గతంలో తోటపల్లి గూడూరు మండలం వరిగొండలోని జ్వాలాముఖి అమ్మవారి దేవాలయంలో జరిగిన చోరీ ప్రకాశం జిల్లా కనిగిరి మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో జరిగిన దొంగతనంలోనూ ఈ ముగ్గురి ప్రమేయం ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. వీరి వద్ద నుండి 45 సవర్ల బంగారు నగలు, స్మార్ట్ టీవీ ఒకటి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ భారీ దొంగతనం కేసును చేధించడంలో ప్రతిభ చూపిన నెల్లూరు సిపిఎస్ సిఐ కోటేశ్వరరావు, బుచ్చిరెడ్డిపాలెం సిఐ హైమారావు, ఇతర సిబ్బందిని అదనపు ఎస్పి అభినందించి రివార్డులు అందజేశారు.

## జగన్ పై అక్రమ కేసు నమోదు దుర్మార్గం - కాకాణి



**నెల్లూరు రూరల్, జులై 13, ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పై అక్రమ కేసు నమోదు దుర్మార్గమని మాజీ మంత్రి కాకాణి గోవ ర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని డైకస్ రోడ్డులోని తన క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారినా, రాజ్యాంగం మారుతుందని అనుకోవడం లేదన్నారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు చూస్తుంటే ఎప్పుడు లేని సంప్రదాయాలను రాష్ట్రంలో తీసుకువస్తున్నారన్నారు. వైసిపి నేతలు, కార్యకర్తలు సానుభూతిపరులపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు. చివరకు వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పైన కూడా కేసు నమోదు చేసారని అన్నారు. వైసిపి ఎంపిగా గెలిచినప్పటికి నుంచి రఘురామ కృష్ణ రాజు ముఖ్యమంత్రితో పాటు, ప్రభుత్వం పై పార్టీపై విమర్శలు చేశారు. ఆయన పై వచ్చిన ఆరోపణలతో సిఐడి కేసు నమోదు చేసి విచారించిదన్నారు. రఘురామ కృష్ణం రాజు పై ఎటువంటి దాడి జరగలేదని సాక్షాత్తు విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు తేల్చిచెప్పిందన్నారు. మూడు సంవత్సరాల క్రితం జరిగిన పాత కేసులో జగన్మోహన్ రెడ్డిని చేర్చి, కక్షపూరితంగా కేసు నమోదు చేశారు. ఇప్పుడు కేసులు నమోదు చేయడాన్ని చూస్తే, రాజకీయ కక్షసాధింపు అని స్పష్టంగా కనబడుతుందన్నారు. ఇది కేవలం దురుద్దేశంతోనే కేసు నమోదు చేసిందన్నారు. ఇప్పుడు ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై, దూరాగతాలపై చంద్రబాబు భాధ్యత వహిస్తారా అని ప్రశ్నించారు. ఒక దుష్ట సంప్రదాయాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వస్తే జూన్ 11న ఈ మెయిల్‌లో రఘురామకృష్ణంరాజు ఫిర్యాదు చేశారు. పోలీసులు జూన్ 10వ తేదిన ఒక రోజు ముందే లీగల్ ఓపీనియన్ తీసుకున్నారన్నారు. తల్లికి వందనం జిఓ జారీ చేసి, ప్రతి బిడ్డకు 15 వేలు కాకుండా , ఆధార్ కార్డు వివరాలు ఇవ్వాలని కోరారు. దీనిపై వైసిపి నేతలు ప్రశ్నిస్తే ఇప్పుడు ఇంకా మార్గదర్శకాలు ఇవ్వాలని చెబుతున్నారు. సంవత్సరానికి ప్రతి తల్లికి లేదా సంరక్షకుడికి మాత్రమే రూ. 15 వేలు ఇస్తామన్నారు. విద్యార్థులకు, తల్లులకు ఆధార్ లింక్ చేసేపద్ధతి ఎప్పటినుంచో ఉం దని, ఇప్పటికైనా ప్రతి విద్యార్థికి తల్లికి వందనం ఇస్తారో లేదో స్పష్టంచేయాల న్నారు. లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యా శాఖకు చెందినదే తల్లికి వందనం పథకంఅన్నారు. పవన్ కళ్యాణ్ కూడా ప్రతి విద్యార్థికి రూ. 15 వేలుఇస్తామని చెప్పారు. ఆయన కూడా ఈ విషయం పై స్పందించాలన్నారు. చంద్రబాబు ప్రజలకుఇచ్చిన ప్రతిఒక్క హామీని నిలబెట్టుకోవాలన్నారు.

## ఎట్టకేలకు రైతు బజారు వద్ద ఆక్రమణలు తొలగించిన మున్సిపల్ అధికారులు



**కావలి, జులై 13 ప్రభాతవార్త** కావలి పట్టణ నడిబొడ్డున వున్న రైతు బజారు వద్ద చోటుచేసుకున్న ఆక్రమణలను తొలగించాలని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించడంతో శనివారం మున్సిపల్ అధికారులు జెసిబితో ఆక్రమణలు తొలగించారు. దీంతో కావలి ఎమ్మెల్యే కావ్యకు ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు. శుక్రవారం కావలి రైతు బజారులో ఏర్పాటు చేసిన సబ్సిడీపై నిత్యావసర సరుకుల పంపిణీ కేంద్రాన్ని ఎమ్మెల్యే కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ రైతు బజారు ప్రాంతాన్ని ఎమ్మెల్యే కావ్య, అధికారులు పరిశీలించారు. కావలి డిఎస్పీ కార్యాలయానికి, రైతు బజారులో కూరగాయాలు కొనుగోలు చేసేందుకు ఆక్రమణలు అడ్డుగా నిలిచాయని వీటిని తొలగించాలని ఎమ్మెల్యే ఆదేశించడం జరిగింది. ఈ ఆక్రమణల వల్ల ద్విచక్రవాహనదారులు రోడ్ల మీద బండ్లు పార్కు చేయడంతో ట్రాఫిక్ సమస్య ఇబ్బందికరంగా మారిందని ఎమ్మెల్యే తెలిపారు. గత వైసిపి పాలనలో రైతు బజారు ముందు రోడ్డు మీద ఆక్రమణలు ప్రోత్సహించారు. దాదాపు పదేళ్ల పాటు ఈ ఆక్రమణలు తొలగించేందుకు అధికారులకు సాధ్యం కాలేదు. వైసిపి పాలనలో షాడో ఎమ్మెల్యేగా వ్యవహరించిన మన్నెమాల సుకుమార్‌రెడ్డి శిష్యగణం రైతు బజారు వద్ద అక్రమంగా షాపులు ఏర్పాటు చేశారు. దీంతో అధికారులు ఈ ఆక్రమణలు తొలగించడంలో సాహసం చేయలేకపోయారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాలతో ప్రజలకు ఇబ్బందిగా మారిన ఆక్రమణలను ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు తొలగించారు. దీంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తీరిందన్న ఆనందాన్ని ప్రజలు వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చర్యల్ని ప్రజలు ప్రశంసించారు. కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో టిపివో బాబురావు, మున్సిపల్ సిబ్బంది ఆఘమేఘాలపై ఆక్రమణలు తొలగించారు.

## వెంకటేశ్వరపురం ఫ్లైఓవర్ బ్రిడ్జిపై భారీ గుంత

### బ్రిడ్జి ని పరిశీలించిన ఉన్నతాధికారుల బృందం

### భారీ గుంత ఏర్పడటంతో ట్రాఫిక్ దారిమళ్లింపు







**నెల్లూరు, జులై13 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక వెంకటేశ్వపురం వద్ద నిర్మిరించిన ఫ్లైఓవర్‌బ్రిడ్జిపై భారీ గుంత ఏర్పడింది. సుమారు ఐదు అగుడుల పొడవు, మూడు అడుగుల మేర ఈ గుంత పడటంతో ఈ బ్రిడ్జిపై వాహనాలను ప్రయానీంచేందుకు పూర్తిగా వీలులేకుండా పోయింది. కాగా శనివారం ఈ అంశం వెలుగులోని రావటంతో రహదారుల శాఖ అధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బ్రిడ్జిని పరిశీలించారు. మరమ్మత్తులకు సమయం పడుతుందని, కొద్ది రోజులు బ్రిడ్జిపై రాకపోకలు నిలిపేయనున్నామని ప్రకటించారు. నెల్లూరు నుండి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను పాతచెక్‌పోస్టు, మైపాడు రోడ్డు మీదుగా నేషనల్ హైవేకి చేరుకునేలా, అలాగే బుచ్చి, ఆత్మకూరు, ఉదయగిరి, సంఘం, నుండి నెల్లూరుకు వచ్చే వాహనాలను బుచ్చి నుండి జోన్నవాడమీదుగా ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయం ముందునుండి సంతపేట మీదుగా నగరంలోని ప్రవేశించేలా చర్యలు తీసుకోనున్నారు. అలగే దామరమడుగు, పోతిరెడ్డిపాలెం నుండి నగరారికి వచ్చే చిన్న చిన్న వాహనదారులు పెన్నా బ్యారేజీ మీదుగా రంగనాయకులపేట మీదుగా ఆత్మకూరు బస్టాండ్ సెంటర్‌కు చేరుకునేల చర్యలు తీసుకున్నారు. అల్లూరు, కావలి, ఒంగోలుల నుండి నెల్లూరు నగరంలోనికి ప్రవేశించే భారీ వాహనాలు సింహపురిహాస్పిటల్ సెంటర్ మీదుగా చిల్డ్రన్స్‌పార్కు నుండి నగరంలోనికి ప్రవేశిస్తాయి. కాగా ఈ బ్రిడ్జి నిర్మాణంపై స్ధానికులు తీవ్ర ఆందోళణ వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే దీనిని నిర్మించిన అనతి కాలంలోనే అనేక సార్లు మరమ్మత్తులకు గురైందని, దీనిని నిర్మాణం పూర్తిస్థాయిలో అవినీతి జరిగిందని వారు ఆరోపిస్తున్నారు. ఇదే బ్రిడ్జికి ముందు ఉన్న ఎన్నో ఎళ్లక్రితం నిర్మించిని పెన్నా పాత వంతెన నేటికీ ఎటువంటి పగుళ్ళు, కుంగులు లేకుండా పటిష్టంగా ఉందని, కానీ ఈ ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రతీ ఏటా మరమ్మత్తులకు గురి అవుతుందన్నారు. అయితే ప్రస్తుతం ఏర్పడిన భారీగుంత పిలర్స్ కుంగటం వలన ఏర్పడిందని వారు ఆరోపిస్తున్నారు. అధికారులు దీనిని కేవతం గుంతలాగా భావించి మరమ్మతులు చేస్తే ఫలితం శూన్యమని, ఈ పగుళ్లు ఎక్కడిదాగా ఉన్నాయో మోత్తాన్ని పరిశీలించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి వాడుకలోకి తీసుకు రావాలని కోరారు. ఈ పగుళ్లపై అనేక మార్లు తాము అధికారులకు సమాచారం అందించినావారు సకాలంలో స్పందించ లేదని, ఫలితంగా అనేకమంది వాహన దారులు తరచూ ప్రమాదాల బారిన పడటం జరిగిందని వారు పేర్కొన్నారు. త్వరితగతినబ్రిడ్జి మరమ్మ త్తులు చేపట్టి వాడుకలో కిని తీసుకు రావాలని వా హన దారులు కోరుకుం

## దేగపూడి, బండేపల్లి కాలువకు గ్రహణం వీడేనా..!





మనుబోలు, జులై 13, ప్రభాతవార్త : మండలంలోని దేగపూడి, బండేపల్లి, గొట్లపాలెం లింకు కాలువకు గత ఐదేళ్లుగా పట్టిన గ్రహణం వీడనుంది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రావడం, సర్వేపల్లి నియోజకవర్గంలో వైకాపా అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఓడించి తెలుగుదేశం అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజయం సాధించడంతో ఈ కాలువ పనులు శరవేగంగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కాలువ కండలేరు ఆనకట్ట నుండి బండేపల్లి బ్రాంచ్ కాలువలో కలిపేందుకు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎమ్మెల్సీగా వ్యవసాయ మంత్రి చేపట్టి దేవరేవూరు వద్ద నుండి లింకు కాలువ పనులు మంజూరు చేయించారు. రాష్ట్ర జలవనరుల శాఖ రూ.30.40కోట్ల అంచనాలతో నిధులు మంజూరు చేసింది. భూ సేకరణకు రూ.10.29 కోట్లు కేటాయించి సోమిరెడ్డి ఎంతో చిత్తశుద్ధితో ఇక్కడ నిర్మాణాలను ప్రారంభించారు. 12-01-2019లో మండలంలోని వీరంపల్లి పంచాయతీ రాజవోలు పాడు వద్ద దేగపూడి, బండేపల్లి పైలాన్‌ను ధూందాంగా సోమిరెడ్డి ఆవిష్కరించారు. అదే సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దురదృష్టవ శాత్తు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఓడిపోవడం వైకాపా అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గెలవడంతో ఈ లింకు కాలువకు నీలి నీడలు అలుముకున్నాయి. ఈ లింకు కాలువ సృష్టికర్త సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి మానస పుత్రికగా రైతులు చెప్పుకొచ్చారు. బద్దేలికి చెందిన కాంట్రాక్టర్ వైకాపా ఎమ్మెల్యే ఇక్కడ కాలువ తవ్వకం పనులు మొదలు పెట్టారు. స్థానిక ఎమ్మెల్యేకు కమీషన్ ఇవ్వనందున కాంట్రాక్టర్‌ను తరిమేశారని విమర్శలు ఉన్నాయి. ఫలితంగా అప్పటి నుండి అర్ధాంతరంగా కాలువ తవ్వకం పనులు నిలిచిపోయాయి. కాంట్రాక్టర్ తట్టాబుట్టా సర్దుకొని వెళ్లిపోయాడు. 10శాతం కమీషన్ కోసం ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేసిన పని వల్ల రైతులకు అవసరమైన సాగు నీటి కాలువను గోవర్ధన్‌రెడ్డి ఆపేశాడని ప్రతి సారి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పలు దఫాలు ఆరోపించారు. ఎట్టకేలకు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో గెలుపొందడంతో ఈ కాలువకు పట్టిన గ్రహణం వీడిందని రైతులు చెప్తున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఈ కాలువ గురించి గతంలో పలు దఫాలు చెప్పి ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాలువకు కావాల్సిన నిధులు మళ్లీ రీటెండర్ వంటి పనులను సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చురుగ్గా చేసేందుకు ఇరిగేషన్ అధికారులతో చర్చిస్తున్నట్లు సమాచారం. మండలంలోని బండేపల్లి ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పిస్తాడని రైతులు గంపెడు ఆశతో ఎదురు చూస్తున్నారు. ఈ లింకు కాలువ పూర్తయితే కనపూరు కాలువ ద్వారా వచ్చే సాగునీటితో పాటు తెలుగుగంగ జలాశయం నుండి కూడా సాగునీరు లభ్యత పది వేల ఆయకట్టుకు సౌకర్యం లభిస్తుందని రైతులు భావిస్తున్నారు. త్వరలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఈ ప్రాంతాన్ని పరిశీలించే అవకాశాలు ఉన్నాయని రైతులు తెలిపారు.

# మాలకొండలో భక్తులకు ఎదురువుతన్న సమస్యలు మాలకొండలో భక్తులకు ఎదురువుతన్న సమస్యలు





**వలేటివారిపాలెం జూలై 13, ప్రభాతవార్త** మాలకొండ శ్రీ మాల్యాద్రిలక్ష్మీనరసింహాస్వామి ఆలయం శనివారం భక్తజనంతో పోటెత్తింది. దర్శన రీత్యా మాలకొండ వచ్చిన భక్తులు పలు అసౌకర్యానికి గురయ్యారు.

**విమర్శలకు గురవుతున్న అన్నదానం:**మాలకొండ భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ అధికారులు నిర్వహిస్తున్నారు. ప్రతి శనివారం సుమారు 7నుంచి 10వేల మందిదాకా అన్నప్రసాదాలు స్వీకరిస్తుంటారు. అయితే తాజాగా ఈ కార్యక్రమం నిర్వహణ లోపభూయిష్టంగా ఉంది. ఆలయ అధికారులే నిర్వహిస్తున్నప్పటికిని వడ్డన కార్యక్రమంలో సేవకులు పాల్గొంటున్నారు.అయితే ఇందులో ఎన్నికల్లో గెలిచిన పార్టీ కార్యకర్తలే అధికంగా పాల్గొంటుంటారు. ఈనేపధ్యంలో ఇటీవల ఎన్నికల అనంతరం ఇక్కడ సేవకులుగా పనిచేస్తున న్న కొందరు స్వచ్ఛందంగా విరమించుకున్నారు. మరికొందరు చేరారు. ఈ నేపద్యంలో వడ్డన కార్యక్రమంలో ఎవరికివారే యమునా తీరాగా ఉంది.ఎవరూ సేవకులో ఎపుడు వస్తారో ఎపుడు పోతారో తెలియదు. వీరి మీద నియంత్రణలేకుండా పోయింది. అర్హులైనవారికి సేవాబావం గలవారిని తీసుకోవాలి. వారికి డ్రెస్‌కోడ్ మెయింటింగ్ చేయాలి.ఐడీ కార్డులు ఇవ్వాలి. ప్రధానంగా వడ్డణలో శిక్షణ ఇవ్వాలి. ఇందులో మెళుకవలు పాటించడం లేదు. దీంతో చాలా పదార్ధాలు వ్యర్ధం అవుతునా న్నయి. పైగా చాలామంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంలేదు. ఈ విషయాలు గమనించి తగిన చర్యలు తీసకోవాల్సిందిగా భక్తులు కోరుతున్నారు.

**దేవుడు కనపడలేదు:** మాలకొండ గర్భగుడిలో క్యూలో వస్తున్న భక్తులుకు గర్భగుడిలోని విగ్రహం కనపడలేదు.దర్శనసమయంలో రూ.100ల క్యూ భక్తులు సర్వదర్శన క్యూ భక్తులుకు అడ్డుపడుతున్నారు.వాస్తవానికి గర్భగుడిలోకి వెళ్లే సరికి సర్వ దర్శన క్యూ, ప్రత్యేక దర్శన క్యూ కలి పితే ఎటువంటి ఆక్షేపణలు ఉండవు. అలా కాకుం డా గర్భగుడికి ప్రధాన ద్వారం వద్ద ఈ సమస్య తలెత్తుతుంది. ఇకపోతే స్వామివారి దర్శనా నం తరం తిరుగుప్రయాణంలో గల శివాలయంలో భక్తులకు స్వామివారి విగ్రహం కనపడడంలేదు. పైగా అక్కడ రూ.50లతో టికెట్‌తో పూజలు చేస్తుంటారు. పూజారి పూజల్లో నిమగ్నమవుతుండ డంతో సర్వదర్శన భక్తులకు తీర్ధం ఇవ్వడం ,శఠగోపురం పెట్టే నాధుడే లేకుండా పోయా రు.ఆలయంలో చాలా మంది పూజారులు ఉ న్నారు. దీంతో అక్కడ మరో పూజారిని ఏర్పాటుచేయాల్సిందిగా పలువురు సూచిస్తున్నారు.

**అడ్డదడ్డంగా వాహనాలు:**ద్విచక్రవాహనాలుకు పార్కింగు రుసుము వసూలు చేస్తున్నారు. కాని అనువైన పార్కింగ్ స్ధలం లేదు. వాహనాలు ఎక్కడపడితే అక్కడ అడ్డదిడ్డంగా పార్కింగ్‌చేస్తున్నారు. నియంత్రణ లేకుండా పోయింది.

**అధ్వానంగా చెప్పులషాపు:**స్వామివారి దర్శనభక్తుల పాదరక్షలు భద్రపరచడానికి టెండరు ద్వారా ఏర్పాటుచేశారు. దీని నిర్వహణ లోపభూయిష్టంగా ఉంది. చెప్పులు భద్రపరచడానికి అనువైన స్ధలం లేదు. దీంతో భక్తులు చెప్పులు ఎక్కడపడితే అక్కడ వదిలి వెళ్తుంటారు. అనేక మంది భక్తులు తమ చెప్పులు కనపడడంలేదని పిర్యాదులు తరచూ చేస్తుంటారు. దీనిపై అధికారులు నియంత్రణగానీ, నిఘాగానీ లేదు.ఈ విషయాలపై కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ త్వరితగతిన అన్ని సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

**రానూపోనూ ఒకే మెట్లదారి:**అమ్మవారి ఆలయానికి వెళ్లే మెట్లదారి కొంతదూరం రానూపోనూ ఒకదారి. దీంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ దారి డివైడ్ చేయడానికి అవకాశం ఉన్నప్పటికిని అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో భక్తులు ఇబ్బందిపడుతున్నారు.

## మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసిన శ్రీకాంత్



విడవలూరు,జులై 13,ప్రభాతవార్త: జనసేన అధినేత కుటుంబంలో భాగంగా నెల్లూరు జిల్లా విడవలూరు మండలం వావిళ్ళ గ్రామానికి చెందిన కమతం శ్రీనాథ్ యాదవ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని కలవడం జరిగింది.వారికి ఘనంగా సన్మానం చేశారు.వీటితోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు,జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగకు ముస్తాబవుతున్న బారాషహీద్ దర్గా



**నెల్లూరు టౌన్, జులై 13, ప్రభాతవార్త :** రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన జిల్లా కేంద్రమైన నెల్లూరు దర్గామిట్టలోనే బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ ఈనెల 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఐదు రోజుల పాటు అధికారికంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే దర్గా ప్రాంగణం, స్వర్ణాల చెరువు ఘాట్ల వద్ద వివిధ రకాల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. అలాగే పలు రకాల దుకాణాలు, జైంట్‌వీల్, రంగులరాట్నం తదితర వినోద పరికరాలు ఏర్పాటు అయ్యాయి. ఇప్పటికే నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితర నాయకులతో పాటు రొట్టెల పండుగ ఉత్సవ కమిటీ చైర్‌పర్సన్, సభ్యులు వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. లక్షలాది మంది భక్తులు, పర్యాటకులు రొట్టెల పండుగకు రానున్న దృష్ట్యా అందుకు తగిన విధంగా ఏర్పాట్లను అధికార యంత్రాంగం చేస్తున్నారు.







## కట్టిపల్లి శ్రావణ్‌కుమార్‌ని అభినందించిన కావలి టిడిపి నాయకులు




**బిట్రగుంట, జులై 13 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ నందు 2వ ర్యాంక్ సాధించిన కట్టిపల్లి శ్రావణ్‌కుమార్‌ని ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో శనివారం కావలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిరివీధి ప్రసాద్ ఘనంగా సన్మానించారు. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా చేపట్టిన పాదయాత్రలో భాగంగా ఆదరణ కేంద్రానికి తిరివీధి విచ్చేసి శ్రావణ్‌కుమార్‌ని అభినందించి మాట్లాడారు. కావలి నియోజకవర్గానికి చెందిన కట్టిపల్లి శ్రావణ్‌కుమార్‌కు 2వ ర్యాంక్ రావడం మనందరికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం బాలాజి, అలహార్, మనోహార్ తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన గిరిధర్ రెడ్డి



**నెల్లూరు, జులై 13, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 28వ డివిజన్‌లో వాటర్ ప్లాంట్‌ను తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ ప్రజలం దరికీ అందుబాటు ధరలో మంచినీటిని అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, 28వ డివిజన్ కార్పొరేటర్ చెక్క అహల్య, టిడిపి నాయకులు చెక్క సాయి సునీల్, రాజశేఖర్ నరసింహ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి వేడుకలకు మహిళలు భిక్షాటన



**వరికుంటపాడు, జులై 13, ప్రభాతవార్త :** స్థానిక వరికుంటపాడు శ్రీ షిర్డి సాయి బాబా మందిరం నందు ఈ నెల 21 వ తేది నాడు నిర్వహించనున్న గురుపౌర్ణమి మహోత్సవము వేడుకలు కోసం మహిళలు గ్రామంలో ఇంటిటా తిరుగుతూ భిక్షాటన చేశారు. శనివారం స్థానిక ఆలయం వద్ద నుండి మహిళలు సాయినాధుని గీతాలు ఆలపిస్తూ వరికుంటపాడు, అంద్రావారిపల్లి, కనియంపాడు గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ భిక్షాటన చేశారు. భక్తులు తమ వంతు గా తగినంత సహాయాలు చేశారు. ఈ భిక్షాటన ద్వారా వచ్చే వాటితో గురుపౌర్ణమి రోజు ప్రత్యేక కార్యాక్రమాలు చేపడతామని, అలాగే మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సాయి బాబా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు సుంకర వెంకటాద్రి, సుజన దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు. ఉదయం నుండి స్వామి వారికి కాగడ హారతి, మూల విరాట్‌కు పంచామృత అభిషేకములు, పాద స్పర్శ దర్శనం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమము, సాయంత్రం గ్రామోత్సవము, పల్లకి సేవ, శేష హారతి తో పాటు కోలాటం, ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## కాసులు కురిపిస్తున్న వివాదస్పద భూములు



**మనుబోలు, జులై 13, ప్రభాతవార్త :** మండలంలోని మడమనూరు రెవెన్యూ పరిధిలో సంతదాసుపల్లి వద్ద ఉన్న వివాదస్పద భూములు రెవెన్యూ అధికారులకు కాసులు కురిపిస్తున్నాయి. గత 20 ఏళ్లుగా ఈ భూముల వ్యవహారం రెవెన్యూ అధికారులకు పెద్ద వరంగా మారాయి. డబ్బులు కోసం ఉన్నతాధికారులు సైతం దిగజారి అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించిన పూర్వపరాలు ఈ విధంగా ఉన్నాయి. సర్వే నెంబరు 132 నుంచి 172 వరకు 133 ఎకరాల్లో 13.45 ఎకరాలు ఎస్టీ(గిరిజన) భూములు వివాదాలకు కేంద్ర బిందువుగా మారాయి. ఎస్టీలకు ఇచ్చిన భూములను రెవెన్యూ అధికారులు కేటాయించకపోవడం ఇవి కాస్త భూ వివాదానికి దారి తీస్తున్నాయి. నంబూరి వెంకటేశ్వరరావు అనే భూ స్వామి ఎస్టీలకు చెందిన భూములను కబ్జా చేసి వారికి కొంత నగదు ముట్టచెప్పి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ భూములు, ఈ సర్వే నెంబర్లపైన 1990సంవత్సరం నుండి కొండూరు సరోజనమ్మ, కొండూరు భుజ్జమ్మ, మోపూరు విజయమ్మ, తమకు సీలింగ్ రికార్డు ఇంప్లిమెంట్ చేయాలని పోరాటం చేస్తున్నారు. సీలింగ్ రికార్డుల్లో ఉన్న నెంబర్లను తొలగించి తమకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయం చుట్టూ గత 30 ఏళ్లుగా తన రికార్డులు పట్టుకుని తిరుగుతున్నా ఈ వ్యవహారం పరిష్కారం కాలేదు. ఈ మధ్య మూడేళ్లలో నంబూరి వెంకటేశ్వరనాయుడు అనే భూస్వామి ఎస్టీల భూములను తన పిత్రార్జితం అని చెప్పి రెవెన్యూ రికార్డులను తారుమారు చేశారన్న అభియోగాలు ఉన్నాయి. 2022లో గూడూరు రిజిస్ట్రర్ ఆఫీస్‌లో చేయాల్సి రిజిష్టర్‌ను తన కూతుర్ల పేరుతో నంబూరి వెంకటేశ్వర్లు నెల్లూరు స్టాన్ఎస్‌పేట రిజిష్టర్ చేశాడు. అప్పట్లో ఉన్న తహశీల్దార్‌కు భారీగా ముడుపులు ఇచ్చి రిజిష్టర్ చేశాడని చెప్తున్నారు. తిరిగి ఇదే భూములను స్థానిక కోదండరామపురంకు చెందిన నంబూరి వెంకటేశ్వరరావు బినామి రామిరెడ్డికి ఈ భూములను లింకు డాంక్యుమెంట్ కోసం రిజిస్ట్రేషన్ చేశాడని, ఇందుకు భారీ ఎత్తున తహశీల్దార్ నగదు ముట్టచెప్పినట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ అయిన మూడు నెలల వరకు పాస్ పుస్తకాలు చేయకూడదని రూల్ ఉంది. ఇందుకు భిన్నంగా 40 రోజుల్లోనే రామిరెడ్డి పేరుతో పాస్‌పుస్తకాలు చేయడం ఎలాంటి విచారణ లేకుండా తహశీల్దార్ చిరంజీవి భారీగా ముడుపులు తీసుకుని చేశాడని చెప్తున్నారు. ఈ భూములపై కోర్టులో స్టేటస్ కొనసాగుతుండగా భూ అమ్మకాలు చేయడం రెవెన్యూ అధికారులు పాస్ పుస్తకాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ వివాదస్పద భూముల వల్ల తహశీల్దార్లు ముగ్గురు లక్షలు సంపాదించారన్న విమర్శలు ఉన్నాయి. ఈ భూ వివాదంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని మడమనూరు గ్రామానికి చెందిన రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్నికల డ్యూటీలో గుంటూరు నుంచి వచ్చిన తహశీల్దార్ డిజిటల్ కీ ఇచ్చినందున అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పక్క జిల్లా నుంచి వచ్చిన ఇక్కడ డిజిటల్ కీ వాడుకుని రికార్డులను తారుమారు చేస్తున్నారని ఆయనపై చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలాగే భూస్వామి వెంకటేశ్వర్లు నాయుడు వివరణ కోరగా తనకు పిత్రార్జితం భూములు సంక్రమించాయని, దానికి సంబంధించిన రికార్డులు తన వద్ద ఉన్నాయని, తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. అలాగే రామిరెడ్డి మాట్లాడుతూ తాను భూములు కొనుగోలు చేశానని, తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారం అని ఆయన తెలిపారు. ఈ విషయంపై తహశీల్దార్ చిరంజీవిని వివరణ కోరగా తాను ముడుపులు తీసుకోలేదని ఆరోపణలను ఖండించారు. భూములకు సంబందించి అన్ని రికార్డులు పరిశీలించి పాస్ పుస్తకాలు ఇచ్చామని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో రామిరెడ్డి అనే వ్యక్తి రెవన్యూ అధికారులతో లాబిఎంకు పాల్పడుతున్నారన్న అభియోగాలు ఉన్నాయి. ఈ భూవివాదంపై విచారణ జరిపిస్తే రెవెన్యూ అధికారుల అక్రమాల లీలలు భయటపడతాయని మడనూరుకు చెందిన కొందరు రైతులు తెలిపారు. అలాగే బాధిత రైతులు కూడా తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రానివ్వం



**నెల్లూరు టౌన్, జులై 13, ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బారాషాహీద్ రొట్టెల పండుగకు లక్షలాది మంది భక్తులు వస్తారని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత పగడ్బందీగా ఏర్పాట్లను చేస్తామని ఉత్సవ కమిటీ స్పష్టం చేసింది. శనివారం ఈ కమిటీ సభ్యులు బారాషాహీద్ దర్గా వద్ద ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. స్వర్ణాల చెరువు వద్ద మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యుత్ లైట్లు, వర్షం వస్తే ఉండేందుకు వసతి ఏర్పాట్లు తదితర అంశాలను జనసేన కమిటీ సభ్యులతో కలిసి బారాషాహీద్ దర్గా చైర్మన్ షేక్ ఖాదర్ భాషా, దర్గా కమిటీ ప్రధాన కార్యదర్శి ఎండీ కరిముల్లా, కార్యదర్శి షేక్ మునీర్ భాష, ఆర్గనైజింగ్ కార్యదర్శి కరీం, అక్బర్, ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యులు షేక్ లాల్ మస్తాన్ తదితరులు దర్గా ప్రాంగణంతో పాటు స్వర్ణాల చెరువు, ఘాట్‌లను పరిశీలించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జిల్లా మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణల సహకారంతో రొట్టెల పండుగను అత్యంత వైభవంతో విజయవంతంగా నిర్వహిస్తామన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు



**సైదాపురం, జులై 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తోకలపూడి గ్రామంలో ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎంఅండ్‌హెచ్‌ఓ పెంచలయ్య తెలిపారు. తోకలపూడి గ్రామంలో అరుంధతి వాడలో గత మూడు రోజుల క్రితం కొంత మందికి వాంతులు, విరేచనాలు రావడంతో వెంటనే స్పందించిన వైద్యశాఖ ఆ గ్రామంలో క్లోరినేషన్ చర్యలు చేపట్టి మెడికల్ క్యాంపు నిర్వహించారు. దీంతో శనివారం డీఎంఅండ్ హెచ్‌ఓ పెంచలయ్య తోకలపూడి గ్రామానికి వచ్చి గ్రామంలో నెలకొన్న పరిస్థితిపై వైద్య సిబ్బందితో ఇంటింటికి వెళ్లారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా వారికి పలు అవగాహనలు తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని కాచిన నీరు తాగుతూ తరచు చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. తోకలపూడి గ్రామంలోని దళిత వాడలో 72ఇళ్లకు 260 మంది జనాభా ఉండగా వారిలో ఐదు మందికి వాంతులు, విరేచనాలు రావడంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందని పెంచలయ్య తెలిపారు. ఆయన వెంట వైద్యాధికారి జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## కుమ్మర శాలివాహన విద్యార్థులకు ప్రతిభా పురష్కారాలు అందజేత




**నెల్లూరు టౌన్, జులై 13, ప్రభాతవార్త :** కుమ్మర శాలివాహన విద్యార్థులకు ప్రతిభా పురష్కారాలు, కుమ్మర శాలివాహన సంఘం శనివారం అందజేశారు. నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు అంబాపురం శాలివాహన సంక్షేమ భవనం నందు శాలివాహన సంఘ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కేఎస్ నరసయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పురష్కారాలు అందజేత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈసందర్భంగా నరసయ్య మాట్లాడుతూ విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని క్రమశిక్షణతో విద్యను అభ్యర్థించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. విద్య ఉంటేనే సమాజంలో సముచిత స్థానం, గౌరవం ఉంటుందని తల్లిదండ్రులు తమ పిల్లలను మంచి విద్యను అందుకునేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ఇష్టంతో చదివినప్పుడే ఆశయాలను నెరవేర్చుకోగలరని అన్నారు. ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో 75 శాతం సాధించిన శాలివాహన విద్యార్థులకు రూ.2వేలు నగదు, ప్రశంస పత్రం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మ శాలివాహన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం భాస్కర శ్రీనివాసులు, ఐలాపురం రాజు, కృష్ణాజిల్లా అధ్యక్షులు బొమ్మిన శ్రీనివాసులు, మొగిచర్ల సుబ్బారావు, అద్దంకి సుబ్బారావు, జరుగుమల్లి శ్రీనివాసులు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా బంగారు నాణెం, ప్రశంసా పత్రం జ్ఞాపికను బహుకరించారు. ద్వితీయ, తృతీయ బహుమతి వారికి బుచ్చిరెడ్డిపాలెం వారు రూ.4వేలు నగదు ప్రోత్సాహకంగా అందజేయడంతో పాటు ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా శాలివాహన అధ్యక్షులు కేఎస్ నరసయ్య, కార్యదర్శి పెల్లూరు శ్రీనివాసులు, తొలిగొండ వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన ఐలాపురం భాస్కర్ శ్రీనివాస్, ఐలాపురం రాజులు మాట్లాడుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్న నెల్లూరు శాలివాహన సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో 150 మంది టెన్త్ క్లాస్ విద్యార్థులు, 75 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు, 600 మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. జిల్లా శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి హాజరైన అందరికి అన్ని వసతులతో పాటు భోజన వసతి ఏర్పాటు చేశారు.

## మైనింగ్ హాస్పిటల్ పునరుద్దరించాలి



**సైదాపురం, జులై 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కలిచేడు గ్రామంలో మైనింగ్ స్కూల్ ప్రాంగణంలో ఉన్న మైనింగ్ హాస్పిటల్ నిర్వీర్యంగా ఉందని వెంటనే పునరుద్దరించాలంటూ ఏఐఎస్ఏ విద్యార్థి సంఘం సెక్రటరీ సర్దార్ సఫీ ఆరన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కలిచేడు గ్రామంలోని వాటర్ ట్యాంకు ఎక్కి ఆమరణ నిరాహార దీక్ష శనివారం చేశారు. మండలంలో మైనింగ్ ద్వారా కోట్ల రూపాయలు ప్రభుత్వం తీసుకుంటున్నా హాస్పిటల్ నిర్వీర్యం చేయడం దారుణమని సఫీఆరన్ అన్నారు. అలాగే కలిచేడు గ్రామంలో రైతులకు పాస్ బుక్ పట్టాలు ఇంత వరకు ఇవ్వలేదని తెలిపారు.

## మొక్కుబడులు తీర్చుకున్న తిరివీధి ప్రసాద్



**బిట్రగుంట, జులై 13 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం కావలి టిడిపి సీనియర్ నాయకులు తిరివీధి ప్రసాద్, అనుచరులు తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. కావలి ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందితే కావలి కచ్చేరిమిట్ట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నుండి కొండబిట్రగుంట వరకు పాదయాత్ర చేసి తమ మొక్కులు చెల్లించుకుంటామని ఆ రోజు చెప్పడం జరిగింది. అందులో భాగంగా కావలి నుండి తన అనుచరులతో బయలుదేరి శ్రీ స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి కొండబిట్రగుంటలో టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు తదితరులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల వాసులతో సమస్యలు అడిగి తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్



**కావలి, జులై 13 ప్రభాతవార్త :** కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడు టిడ్కో ఇళ్లను కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ సందర్శించారు. అక్కడ నివసిస్తున్న ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మద్దూరుపాడులోని టిడ్కో ఇళ్లను సందర్శించడం జరిగిందన్నారు. ఇక్కడ నివసిస్తున్న ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ డిఇ సాయిరాం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముసునూరు వినాయక కాలనీలో ఉరివేసుకొని మురళి మృతి

**కావలి, జులై 13 ప్రభాతవార్త :** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు వినాయక కాలనీలో నివసిస్తున్న తాళ్ళపాళెం మురళి(50) ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని శనివారం మృతి చెందాడు. మురళికి 25 సంవత్సరాల క్రిందట వివాహమైనట్లు, వివాహమైన సంవత్సరానికి భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు వచ్చి కోర్టు ద్వారా విడాకులు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. దేవి థియేటర్ రోడ్డులో సెలూన్ షాపు నిర్వహిస్తున్న మృతుడి తండ్రి మాల్యాద్రి రోజు మాదిరిగానే షాపుకు వెళ్లాడన్నారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో మురళి మానసిక స్థితి బాగలేక ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందాడని పోలీసులు తెలిపారు. రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావుగౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## "ఆనం" ను కలిసిన అలఘునాధస్వామి ఆలయ కమిటీ సభ్యులు



**ఆత్మకూరు, జులై13, ప్రభాతవార్త :** ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డిని ఆయన నివాసంలో శనివారం ఆత్మకూరు అలఘునాధస్వామి ఆలయ కమిటీ సభ్యులు కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దేవస్థానంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలు, నూతనంగా నిర్మాణంలో ఉన్న స్వామివారి కళ్యాణమండపం విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఎండోమెంట్ ద్వారా కావాల్సిన సౌకర్యాలను చేయాల్సిందిగా మంత్రిని కోరారు. తప్పకుండా చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మెన్ కుదుముల సుధాకర్‌రెడ్డి, చల్లా రవికుమార్‌రెడ్డి, విహెచ్‌పి జిల్లా ఉపాధ్యక్షుడు సోమవరపు యానాదిరెడ్డి, కె.వి.శేషారెడ్డి, పందిపాటి సుధాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా 21వ తేదీన ఆత్మకూరులో జరిగే హనుమాన్ శోభాయాత్రకు రావాల్సిందిగా మంత్రిని ఆహ్వానించారు. వీలయినంత వరకు వస్తానని 'ఆనం' హామీ ఇచ్చారు.

## నేడే సోమశిలకు ముగ్గురు మంత్రులు రాక

**ఆత్మకూరు, జులై13, ప్రభాతవార్త :** జిల్లాలోని సోమశిల ప్రాజెక్ట్ క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం ఆదివారం ముగ్గురు మంత్రులు సోమశిల ఆదివారం వస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. జిల్లాకు చెందిన మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ ఆహ్వానం మేరకు రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు సోమశిల సందర్శనకు రానున్నారు. సోమశిల జలాశయంలో చేపట్టాల్సిన అభివృద్ధిపనులు, తుఫాన్‌మూలంగా దెబ్బతిన సోమశిల ఆఫ్రాన్ రక్షణ గోడ నిర్మాణ పనులు, గేట్లు మరమ్మత్తులను పరిశీలిస్తారన్నారు. తుఫాన్ మూలంగా సోమేశ్వరాలయం, అమ్మవారి గోపురం, ముందుభాగన ఉన్న అర్చ్ శిధిలమైన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఈ విషయాలను ఇరిగేషన్ మంత్రితో కూలంకషంగా చర్చించి పనుల పునరుద్ధరణకు యుద్ధప్రాతిపదికన పనులను చేపట్టేందుకు అవసరమైన అంచనాలను తయారు చేయించి పనుల వేగవంతానికి కృషి చేయాలని కోరనున్నారు. అనంతరం కండలేరు జలశాయ అతిథిభవనంలో మంత్రులు జలవనరుల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

## నేడు కండలేరులో మంత్రులు నిమ్మల,పొంగూరు,ఆనంల పర్యటన



**కండలేరుడ్యాం(రాపూరు), జులై13ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాయాన్ని ఆదివారం రాష్ట్ర నిటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్రపురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, రాష్ట దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు పరిశీలించనున్నట్లు రాపూరు మండల టిడిపి నాయకుడు చెన్ను తిరిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగామధ్యాహ్నం 1 గంటకు మంత్రులు కండలేరు జళాశయాన్ని పరిశిలిస్తారన్నారు. అనంతరం కండలేరు అతిధిగృహంలోజళవనరుల శాఖ ఉన్నతాధికారులతో సోమశిల, కండలేరు జళాశాయలకు సంబంధించిన పనులపై సమీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

## ఒంగోలు బస్టాండ్ సెంటర్‌లోని దర్గాను దర్శించుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, జులై 13 ప్రభాతవార్త :** కావలి పట్టణ ఒంగోలు బస్టాండ్ సెంటర్ సమీపంలో వున్న దర్గాను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దర్శించుకున్నారు. దర్గా నిర్వాహకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే కావ్య ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముస్లిం సోదరులు నన్ను కూడా వారి ఇంటి బిడ్డగా ఆదరిస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన ఉరుసు కార్యక్రమానికి రాలేకపోవడంతో ఈ రోజు దర్గాను దర్శించుకోవడం జరిగిందన్నారు. కావలిలో అనేక దర్గాలు వుండటం వల్ల కావలి ప్రశాంతంగా వుందన్నారు. అల్లా ఆశీస్సులు కావలి ప్రజలందరికి వుండాలని ఎమ్మెల్యే కావ్య ప్రార్ధించారు.

## మొక్కు తీర్చుకున్న అనురాధ



**నెల్లూరు, జులై 13, ప్రభాతవార్త – వైద్యం** సార్వత్రిక ఎన్నికల్లో పొంగూరు నారాయణ భారీ విజయం సాధించి ఎమ్మెల్యే కావాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ గొలగముడి వెంకయ్య స్వామి ఆలయం వరకు కాలినడకన వచ్చి మొక్కు చెల్లించుకుంటానని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆ మొక్కును తీర్చుకునేందుకు శనివారం ఉదయం టిడిపి ఆఫీస్ నుంచి సహచర టిడిపి కార్యకర్తలతో కలిసి గొలముడి వెంకయ్యస్వామి వారిని దర్శించి మొక్కును చెల్లించారు. డాక్టర్ పొంగూరు నారాయణ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో పాటు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రిగా బాధ్యతలు చేపట్టడం నిజంగా చాలా ఆనందంగా ఉందన్నారు. నెల్లూరు జిల్లా అభివృద్ధి ఒక్క నారాయణకే సాధ్యమని చెప్పారు. ఇటు జిల్లా అభివృద్ధితో పాటు అటు రాష్ట్ర రాజధాని అమరావతిని పూర్తి చేసేందుకు ఆయన నిరంతరం శ్రమిస్తూనే ఉన్నారన్నారు. వెంకయ్యస్వామి దీవెనలు, ఆశీస్సులు ఆయనపై ఎల్లప్పుడూ ఉండాలని భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని అనురాధ ఆకాంక్షించారు.

## ఆనంని కలిసిన ఏపీ ఎన్‌జిజిఓస్ నేతలు



**నెల్లూరు, జులై 13, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని శనివారం నగరంలోని సంతపేటలో ఉన్న మంత్రి నివాసంలో ఏపీఎన్‌జిజిఓస్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు మన్నేపల్లి పెంచలరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామనారాయణ రెడ్డికి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలనఉ ఆయనకి విన్నవించారు. సమస్యలను విన్న మంత్రి ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారుపల్లి వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షుడు నందిమండలం ఆంజనేయ వర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ పాల్గొన్నారు.

## మెడికవర్‌లో అరుదైనకి హోల్ సర్జరీ



**నెల్లూరు, జులై 13, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు జిల్లా ఊటుకూరు కంచర్ల పాలానికి చెందిన ప్రతాప్ కొద్ది రోజులు కిందట వారి గ్రామంలో తాటి చెట్టు పై నుండి కింద పడడంతో నడుము సమీపంలోని వెన్నెముక, పక్కటెముకలు విరిగిపోయాయి. దీంతో నడవలేని స్థితిలో ఉన్న ప్రతాప్‌ను ఆయన భార్య మాధవి బంధువుల సాయంతో నెల్లూరు మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకువచ్చి అక్కడ ఎమర్జెన్సీలో జాయిన్ చేశారని మెడికవర్ ఆసుపత్రి కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ గంగపట్నం దినేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం నగరంలోని ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ దినేష్ మాట్లాడుతూ ఎమర్జెన్సీలో ఉన్న రోగి ప్రతాప్‌ను పరిశీలించి వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత విరిగిన పక్కటెముకలను వెన్నెముకను సర్జరీ ద్వారా సరి చేయగలమని రోగి బంధువులకు డాక్టర్ వివరించారు. డాక్టర్ దినేష్ గంగపట్నం ఈ ఆపరేషన్ ఒక ఛాలెంజింగ్‌గా తీసుకొని మెడికవర్‌లో ఉన్న అధునాతన వైద్య పరికరాలతో రోగిని పెద్ద కోత వేసి లోపల ఉన్న కండరాలను కోసి ఎముకకు చికిత్స చేయడం గతంలో జరిగేది. కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా అదునాతనంగా హోల్ సర్జరీ ద్వారా కేవలం నాలుగు రంధ్రాలతో లోపల వున్న కండరాలు దెబ్బతినకుండా ఎముకలకు చికిత్స చేయడం అరుదుగా జరుగుతుంది. మెడికవర్ హాస్పిటల్‌లో తన సర్జరీ ద్వారా రోగికి పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని అందించిన డాక్టర్ గంగపట్నం దినేష్ మీడియాతో మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు విరిగిన ఎముకులకు వైద్యం చేసే విషయంలో ఆధునాతన పద్దతులను అవలంబించడం ద్వారా రోగి యొక్క కండరాలు కోయవల్సిన పని లేకుండా తక్కువ నొప్పితో ఎక్కువ మందులు వాడకుండా త్వరగా రోగి కోలుకొని తన పని తాను చేసుకునే విధంగా చికిత్స చేయడం జరిగిందన్నారు. తాను చేసిన ఈ సర్జరీ మినిమల్లి ఇన్వేసివ్ స్పైన్ ఫిక్సేషన్ ద్వారా చేయడం జరిగిందన్నారు. ఇలాంటి ఆధునాతన వైద్యం నెల్లూరులోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అకాల వర్షంతో విద్యుత్‌కు మరమ్మతులు





**కోవూరు జూలై 13 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి కురిసిన వర్షాలు, ఈదురు గాలుల కారణంగా 33/11 కేవీ విద్యుత్ వైర్లు తెగిపడి విద్యుత్‌కు అంతరాయం కలిగింది. సమాచారం తెలుసపుకున్న ట్రాన్స్‌కో డీఈ సతీష్, ఏఈ రమేష్‌బాబులు యుద్ధప్రాతిపదికన సంఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ పునరుద్ధరణకు తగు చర్యలు చేపట్టారు. ఇనమడుగు పంచాయతీ పరిధిలోని సత్యానంద ఆశ్రమ ప్రాంతంలో భారీ చెట్లు నేలకొరిగి విద్యుత్ వైర్లపైన పడడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ట్రాన్స్‌కో విద్యుత్ సిబ్బంది ప్రత్యేకంగా చొరవ తీసుకుని యుద్ధప్రాతిపదికన చెట్లు తొలగించేలా చర్యలు తీసుకుని తెగిన విద్యుత్ వైర్లకు సకాలంలో మరమ్మతులు చేశారు. ఈ కారణంగా ఇనమడుగు, జమ్మిపాలెం, చెర్లోపాలెం లేగుంటపాడు ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ నాలుగు గ్రామాల్లో ప్రత్యేక విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పై సమయాల్లో విద్యుత్ కోత విధించి పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. కోవూరు, తదితర ప్రాంతాల్లో రెండవ శనివారం కావడంతో ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఎట్టకేలకు 1 గంటకు విద్యుత్ సరఫరా ఇచ్చేలా ట్రాన్స్‌కో అధికారులు చర్యలు చేపట్టారు.

## సార్ ! ఈరోడ్డులో గుంటలకు కనీసం మట్టైనా పోయండి



**బుచ్చి జూలై 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ముంబాయి రహదారి నుండి జెండాదిబ్బ,పంచేడు గ్రామాలకు వెళ్ళే ఈ రహదారి అత్యంత దయనీయంగా తయారు అయింది.ప్రస్తుతం ఈగుంట పడ్డ రోడ్డు బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీ పరిధిలో కి వస్తుంది. అలాగే ఆర్అండ్‌బి రోడ్డు, పెద్దపెద్ద గుంటలు ఏర్పడి అత్యంత దయనీయంగా తయారు అయింది.ఈ రోడ్డున వెళ్ళే సమయంలో వాహన చోదకులు ఏ మాత్రం ఆదమరిస్తే బొక్కబోర్ల పడవలసిందే. అధికారులు స్పందించి ఈరోడ్డుకి కనీసం మట్టైనా పోసి తాత్కాలికంగా పూడ్చాలని ఆప్రాంత ప్రజలు కోరుతున్నారు.రోబోయేది వర్షాకాలం వర్షాలు ఎక్కువ అయితే మరింత ఇబ్బంది అవుతుంది. పాలకులు,అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇచ్చిన హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



**సైదాపురం, జులై 13, ప్రభాతవార్త** ఎన్నికల్లో ఓ దారి సమస్యపై గ్రామస్తులకు ఇచ్చిన హామీ వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నెరవేర్చారని మండల టీడీపీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గ్రిద్దలూరు– ఆదూరుపల్లి మధ్యలో ఆక్రమణలో ఉండిన దారి సమస్య పరిష్కారం చెంది యంత్రాలతో చేస్తున్న రోడ్డు పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మోహన్‌కృ ష్ణారెడ్డి మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన కురుగొండ్ల రామకృష్ణ గ్రిద్దలూరు గ్రామానికి ప్రచారానికి వచ్చినప్పుడు గ్రామ టీడీపీ నాయకులు, రైతులు బ్రిటీష్ కాలం నాటి గ్రిద్దలూరు–ఆదూరుపల్లి గ్రామానికి పొలాలపై వెళ్లే దారిని కొంత మంది రైతులు ఆక్రమించారని, ఈ దారి వల్ల సుమారు 1800 ఎకరాలు పొలాలు ఉన్నాయని, తమకు దారి సమస్య పరిష్కరించాలంటూ కురుగొండ్ల రామకృష్ణకు తెలిపారు. దీంతో ఆయన స్పందిస్తూ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దారి సమస్య పరిష్కారం చేస్తానని వాగ్దానం ఇచ్చారని మోహన్‌కృష్ణారెడ్డి తెలిపారు. దీంతో ఎమ్మెల్యేగా ఆయన గెలిచిన వెంటనే మండల స్థాయి నాయకులతో కలిసి దారి సమస్య ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఎమ్మెల్యే స్థానిక ఎమ్మార్వోకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు దారిపై సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించడం జరిగిందని తెలిపారు. దీంతో స్థానిక టీడీపీ నాయకులు పాములూరు శ్రీనివాసులునాయుడు, కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యంలో రైతులు స్వచ్ఛందంగా వచ్చి డొంక దారిని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ఈ దారికి సంబంధించి ప్రభుత్వ నిధులతో రోడ్డు పనులకుగాను నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారని మోహన్‌కృష్ణారెడ్డి అన్నారు. బ్రిటీష్ కాలం నాటి డొంక దారి ఆక్రమణ తొలగించడంపై గ్రామస్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బీచ్ కబడ్డీ పోటీల గోడ పత్రిక ఆవిష్కరణ



**నెల్లూరు, జులై 13, ప్రభాతవార్త – వైద్యం** ఇందుకూరు పేటలోని ఎంకేఆర్ హైస్కూల్ గ్రౌండ్‌లో వచ్చే నెల ఆగస్టు 2,3,4 తేదీలలో బీచ్ కబడ్డీ పోటీలను నిర్వహించనున్న 11వ ఆంధ్ర రాష్ట్ర బీచ్ కబడ్డీ పోటీలకు సంబంధించిన గోడపత్రికను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆవిష్కరించారు. శనివారం నెల్లూరులోని విపిఆర్ నివాసంలో కబడ్డీకి సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆమె అనంతరం మాట్లాడుతూ ఆగస్టు 2,3,4 తేదీల్లో జరిగే ఈ పోటీలను ప్రజలందరూ విజయవంతం చేయాలన్నారు. ప్రతి రోజు సాయంత్రం 4 గంటలకు కబడ్డీ పోటీలు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో కబడ్డీ పోటీలు జరుగుతాయని, క్రీడాభిమానులు తప్పకుండా పోటీలు వవిజయవంతం అయ్యేలా కృషి చేయాలన్నారు. ఇలాంటి పోటీల వల్ల గ్రామ స్థాయిలో ఉన్న ప్రతిభ రాష్ట్రస్థాయికి తెలుస్తుందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దువ్వూరు కల్యాణ్ ఒరెడ్డి, కొడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, వీరేంద్రనాయుడు, చెంచు కిషోర్, పముజుల రవి, శ్రీనివాస్, కిరణ్, హరీష్, విజయ్, ఇతర ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## మంత్రి, ఎమ్మెల్యేలని కలిసిన హంస నేతలు



**నెల్లూరు, జులై 13, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలను నగరంలోని వారి నివాసాలలో శనివారం ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్ రావు జనరల్ సెక్రటరీ కమల్ కిరణ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వై. వెంకటేశ్వర్లు, ఆర్ ఇందిరా, పరిమళల నేతృత్వంలో కలిసి వైద్య ఆరోగ్య శాఖలోని ఉన్న పలు సమస్యలపై చర్చించారు. ఏఎన్ఎంలకు విపరీతంగా యాప్‌లు పెంచడం వల్ల ఫీల్డ్‌లో మంచిగా ఆరోగ్య సేవలందించలేకపోతున్నారని ఈ యాప్‌లు తగ్గించాలని, ఫీల్డ్ సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ మినహాయింపు ఇవ్వాలని, జీవో రేస్నైజేషన్ ప్రక్రియపై చర్చించి నిర్ణయం తీసుకుని ఉద్యోగులు పని చేసే చోట జీతం వచ్చేటట్లు చూడాలని, చిన్న చిన్న కారణాలతో 20 సంవత్సరాలుగా సేవలందించి రెగ్యులర్ కానీ కాంట్రాక్టు ఉద్యోగులును రెగ్యులర్ చేయాలని, వైద్య ఆరోగ్య శాఖలోని ఏఎన్ఎంలు హెచ్‌విలు పిహెచ్ఎన్లకు ప్రమోషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హంస జిల్లా నాయకులు ఎస్కే జలీల్ అహ్మద్, ఆసియా బేగం, సుమతి, అరుణ రాణి, విజయ బెనర్జీ, గౌస్ భాషా, మాధవరావు, వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వర రావు, శ్రీనివాసులు, రాజ్యలక్ష్మి, ప్రసాద్, వేణు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాపూరు అరుంధతీయ వాడకు చెందిన చిన్నారి మృతి

### ..గురుకుల పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యమే



**రాపూరు,జూలై13ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరు ఆరుంధతీయవాడకు చెందిన షేరినా(11) ,అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ చెన్నైలోని ఆసుపత్రిలో మృతి చెందింది. ఇందుక సంబందించిన వివరాలు ఇలా వున్నాయి. రాపూరు ఆరుంధతీయవాడకుచెందిన అడసనపల్లి రవి,మాధవీల కుమార్తెను షేరినాను గత నెల 18వ తేది తిరుపతి జిల్లా డక్కిలిలోని డాక్టర్‌బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో 5వ తరగతి చేర్పించారు. ఈ నెల 8వ తేది తనకు ఆరోగ్యం బాగాలేదని అవిధ్యార్దిని గురుకులం సిబ్బందికి తెలియపరచగా వారు ఆమెకు పారాసిటిమాల్ టాబ్లెట్ ఇచ్చి గురుకులంలోనేవుంచుకున్నట్లు బాలిక బంధువులు తెలిపారు. 9వ తేది పాపకు ఆరోగ్య స్థితి ఆందోళనకరంగా వుండటంతో గురుకులం సిబ్బంది బాలిక తల్లితండ్రులకు సమాచారం అందించారు. దీంతో వారు వెంటనే పాపను చికిత్స నిమిత్తం నెల్లూరుకుతరలించి,అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం చెన్నైకు తరలించారు. అక్కడ పాప శరీరంలోని అన్ని అవయవాలుచెడిపోయి, చెవులలో నుండి రక్తం వచ్చి శుక్రవారం పాప చనిపోయినట్లు తెలిపారు.పాప ఆరోగ్య విషయంలోనిర్లక్ష్యంగా వ్యవహరించిన గురుకులం సిబ్బందిపై బాలిక తల్లితండ్రులు,బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తమ బిడ్డ మృతికి కారణమైన గురుకులం సిబ్బందిపై చర్యలు తీసుకోవలని యంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య డిమాండ్ చేశారు.

## వివాదాస్పద భూముల మీద విచారణ చేపట్టిన ఎమ్మార్వో నెహ్రూ బాబె



**ఉదయగిరి,జులై 13,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి లోని కొన్ని సర్వే నెంబర్ల వివాదస్పద భూముల మీద వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టి స్థల పరిశీలన చేసినట్లు తాసిల్దార్ నెహ్రూ బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన ఉగయగిరిలోని కొండయపాలెం పంచాయతీ పరిధిలో పలు సర్వే నెంబర్లలో భూములను ఆక్రమించుకోవడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నట్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో తాను రెవెన్యూ సిబ్బంది వీఆర్వో సర్వేర్‌లతో కలిసి స్వయంగా సంఘటన స్థలాలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు.విచారణ నివేదిక అందిన తర్వాత సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.రెవెన్యూ శాఖ అనుమతులు లేకుండా చట్టాన్ని అతిక్రమించినట్లయితే శాఖపరమైన కఠిన చర్యలు చేపడతామని అవకతవకలు జరిగిన భూములను ఉన్నత అధికారుల సూచనల మేరకు రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## వెంకటేశ్వరపురం బ్రిడ్జిపై భారీ గోతులు

### - ట్రాఫిక్‌ను మళ్లించిన కోవూరు సీఐ , ఎస్సైలు



**కోవూరు జూలై 13 ప్రభాతవార్త :** వెంకటేశ్వరపురం ఫ్లైఓవర్ బ్రిడ్జిపై భారీ గుంతలు ఏర్పడడంతో ట్రాఫిక్‌కు శనివారం తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న కోవూరు సీఐ టీవీ శ్రీనివాసరావు, ఎస్సై రంగనాథ్‌గౌడ్‌లు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ఫ్లైఓవర్ బ్రిడ్జిలో గుంతలు పడ్డ ప్రాంతంలో బారికేడ్స్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా స్థానిక సాలు చింతల సెంటర్ ప్రాంతంలో కూడా బారికేడ్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. బుచ్చి వైపు నుంచి నెల్లూరుకు వచ్చే వాహనాలను కోవూరు మీదుగా నెల్లూరుకు వెళ్లేలా పోలీసులు చర్యలు చేపట్టారు. అదేవిధంగా నెల్లూరు నుంచి బుచ్చి వైపు వెళ్లే పడుగుపాడు మీదుగా కోవూరు నుంచి బుచ్చికి వెళ్లేలా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. దీంతో కోవూరు ప్రధాన రహదారిలో వాహనాల రోధ ఎక్కువైంది.

## నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధిపై మంత్రితో చర్చించిన ఎమ్మెల్యే



**కోవూరు జూలై 13 ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని శనివారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం, వినాయక ప్రతిమను అందించిన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కోవూరు నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధి విషయమై మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గంలోని పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా తన పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. టీడీపీ నేతలు కె. రవీంద్రరెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, తిరుమూరు అశోక్‌రెడ్డి, చెంచుకిషోర్, వీరేంద్రనాయుడు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన మెడికల్ అసోసియేషన్ నేతలు



కోవూరు జూలై 13 ప్రభాతవార్త : కోవూరు ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ నేతలు శనివారం కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి కమల్ కిరణ్, కోవూరు తాలూకా అధ్యక్షులు బెజర్జీ, కార్యదర్శి ఆసియా బేగం, ఇందుకూరుపేట తాలూకా అధ్యక్షులు అరుణా రాణి, బుచ్చిరెడ్డిపాలెం తాలూకా అధ్యక్షులు సరస్వతి, కార్యదర్శి మాధవ్, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

## ఏ-గ్రేడ్‌లో కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రం



**కోవూరు జూలై 13 ప్రభాతవార్త** : నెల్లూరు జిలాల్లో ఉన్న 9 సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో కోవూరులో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఏ-గ్రేడ్ లభించింది. ఈ మేరకు జిల్లా వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్‌నాథ్ నుంచి ఆదేశాలు కూడా వచ్చాయి. నెల్లూరు జిల్లాలో మొత్తం 9 సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా.. అందులో ఏ-గ్రేడ్‌లో 5, బి-గ్రేడ్‌లో 4 సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ప్రధానంగా కోవూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న కోవూరు , బుచ్చిరెడ్డి పాలెం సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఏ-గ్రేడ్‌లో ఉండగా.. ఇందుకూరుపేట సామాజిక ఆరోగ్య కేంద్రం బి-గ్రేడ్‌లో ఉంది. వీటితో పాటు పొదలకూరు , వింజమూరు ఏ-గ్రేడ్‌లో ఉండగా.. ఉదయగిరి, అల్లూరు, రాపూరు, వెంకటాచలం బి-గ్రేడ్‌లో కొనసాగుతు న్నాయి. సామాజిక ఆరోగ్య కేంద్రం అచీవ్ మెంట్ ఫర్ ఇండికేషన్‌లో కోవూరు కూడా ఏ-గ్రేడ్‌లో ఉండడం పట్ల ఆరోగ్య కేంద్రంలోని సహచర వైద్యులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని విభాగాల్లో మంచి శిక్షణ పొందిన వైద్యులు ఉండడం, దీనికి తోడు సకాలంలో స్పందించిన ఆరోగ్య సేవలు అందించడంలో ముందంజలో ఉన్నారు. గతంలో కూడా కేంద్ర ఆరోగ్య బృందం సభ్యులు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సక్రమమైన సేవలు అందించడం పట్ల వారు ప్రత్యేకంగా వైద్యులను, నర్సులను అభినందించారు.



ప్రధానంగా ఈ అచీవ్‌మెంట్ ఫర్ ఇండికేషన్‌కు సంబంధించి సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల సంఖ్య, వార్డులో చేరే వారి సంఖ్య, ఈసీజీ, ఎక్స్‌రే, ల్యాబ్, కుటుంబ నియంత్రణ, ఆపరే షన్లు, తదితర వాటిని పరిగణనలోని తీసుకుని ఈ గ్రేడ్‌లను రాష్ట్రస్థాయిలో ఎంపిక చేస్తారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ మాట్లాడుతూ కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో సహచర వైద్యులు, నర్సులు ఆరోగ్య సిబ్బంది సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తూనే ఉన్నామన్నారు. ఏ సమయంలో వచ్చినా రోగులకు వైద్య సేవలు అందించేందుకు నర్సులు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నారన్నారు. కుటుంబ నియంత్రణ, కాన్పులు, తదితర వాటితో పాటు గర్భవతులకు పరీక్షలు, క్రమం తప్పకుండా చేపట్టడంతో ఓపీ కూడా పెరుగుతూ వస్తుందన్నారు. జిల్లాలోని పలు సామాజిక ఆరోగ్య కేంద్రాలతో పాటు తమ కేంద్రం కూడా ఏ-గ్రేడ్‌లో ఉండడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## గండికోటకు " మట్టి మనుషులు" పురస్కారం



**బుచ్చి జూలై 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని రామచంద్రాపురం ప్రాధమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు కవి,రచయిత, గండికోట సుధీర్‌కుమార్‌కి సాహితీ పురస్కారం అందుకున్నారు. పెన్నా రచయితల సంఘం 15 వవార్షికత్సోవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయ తెలుగు శాఖాధిపతి డాక్టర్ మేడిపల్లి రవికుమార్,కృష్ణపట్నం ఏపి జెన్కో విజిలెన్స్ డిఎస్‌పి శ్రీనివాసులు, పెన్నా రచయితల సంఘం కార్యనిర్వాహకులు గోవిందరాజుల సుభద్ర దేవి,అవ్వారు శ్రీదర్‌బాబు, తదితరులు నగదు,ప్రశసాపత్రం అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గండికోట రచించిన మట్టి మనుషులు కవితప్రతి ఒక్కరి మదిని తాకిందన్నారు.ఈ సందర్భంగా గండికోటనులు పలువురు ఉపాధ్యాయులు,ఆయన మిత్రులు అభినందించారు.